## దాడి చేసిన వారిపై

# కఠిన చర్యలు తీసుకోవాలి




3

keratam.in
www.digital.keratam.in
కెరటం
శుక్రవారం, 19 మే 2023 పేజీలు 08

## అఖిల భారత ప్రగతిశీల రైతు సంఘం భద్రాచలం డివిజన్

# నూతన కమిటీ ఎన్నిక

- ఏకగ్రీవంగా ఎన్నికైన అధ్యక్షులు సున్నం వీరభద్రం, కార్యదర్శి కొండా చరణ్
- రైతాంగం ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికై ఈ నూతన కమిటీ పోరాటం నిర్వహించాలి
- రైతు సంఘం రాష్ట్ర నాయకులు కేచ్చేల రంగారెడ్డి రైతుసంఘం జిల్లా కార్యదర్శి కల్లూరి కిషోర్
- అఖిల భారత ప్రగతిశీల వ్యవసాయ కార్మిక సంఘం భద్రాద్రి జిల్లా కార్యదర్ముర్శి రామన్న




**శామ్, మే18(కెరటం ప్రతినిధి)**

చర్ల మండలంలో కాంప్లెక్స్‌లో అఖిల భారత ప్రగతి శీల రైతుసంఘం డివిజన్ జనరల్ బాడీ సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సందర్బంగా అఖిల భారత ప్రగతిశీల రైతు సంఘం రాష్ట్ర నాయకులు కేచ్చేల రంగారెడ్డి, అఖిల భారత ప్రగతిశీల రైతుసంఘం భద్రాద్రి జిల్లా కార్యదర్శి కల్లూరి కిషోర్, అఖిల భారత ప్రగతిశీల వ్యవసాయ కార్మిక సంఘం భద్రాద్రి జిల్లా కార్యదర్ముర్శి రామన్నలు మాట్లాడుతూ 11 మందితో భద్రాచలం డివిజన్ కమిటీని ఎన్నుకోవడం జరిగింది అని, ఈ 11 మంది ఏకగ్రీవంగా అధ్యక్షులు సున్నం వీరభద్రంనీ, కార్యదర్శిగా కొండా చరణ్‌నీ ఎన్నుకోవడం జరిగిందని అన్నారు. ఎన్నికైన ఈ నూతన కమిటీకి అధ్యక్ష కార్యదర్శులకి విప్లవ శుభాకాంక్షలు తెలిపారు. సంఘం నియమ నిబంధనవాళికి కట్టుబడి రైతుల అభివృద్ధి కోసం పోరాడాలని అన్నారు. అనేక సమస్యలతోటి నేడు రైతులు సతమాతమవుతున్నారని అన్నారు. కౌలు రైతుల సమస్యలు పరిష్కరించాలనీ, ప్రకృతి వైపారీత్యాలకు నష్టపోయిన పంటలకు నష్ట పరిహారం ప్రభుత్వం ఇవ్వాలనీ పండించిన పంటలకు గిట్టుబాటు ధర ఇవ్వాలనీ, భూమి కౌలు రేట్లు




తగ్గించాలనీ, కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు పెంచిన పత్తి విత్తనాల ధరలను వెంటనే తగ్గించాలనీ, రైతులకు అవసరమైన విత్తనాలను అందుబాటులో ఉంచాలని కల్తీ విత్తనాల అమ్మకాలను అరికట్టాలనీ, బ్లాకు మార్కెట్ను అరికట్టాలని, రైతులకు లక్ష రూపాయల రుణమాఫీని వెంటనే అమలు చేయాలని, వడ్డీలేని కొత్త రుణాలు ఇవ్వాలని పోడుసాగు రైతుల సమస్యలు పరిష్కరించాలనీ, రైతులకు సబ్సిడీపై వ్యవసాయ పరికరాలు ఇవ్వాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో సంఘం జిల్లా నాయకులు కేచ్చేలా కల్పన, డివిజన్ నాయకులు పాలెం చుక్కన్న, లక్ష్మి, కృష్ణ, బాబురావు, పవన్, రాంబాబు తదితరులు పాల్గొన్నారు.





## నేడు డ్రగ్ ఇన్స్‌పెక్టర్

# రాత పరీక్ష

- ఈ 21, 22వ తేదీల్లో అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ (సివిల్) పరీక్ష
- అభ్యర్థులకు ఎలాంటి ఇబ్బంది కలుగకుండా అన్ని ఏర్పాట్లు చేయాలి
- పరీక్షలకు హాజరు కానున్న 225 మంది అభ్యర్థులు
- పరీక్ష కేంద్రాల వద్ద 144 సెక్షన్ అమలు
- నిమిషం ఆలస్యంగా వచ్చిన అభ్యర్థులను పరీక్షకు అనుమతించం
- అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు

3




## ప్రభుత్వ రంగ సంస్థల స్థాపన ద్వారానే యువతకు

# ఉపాధి అవకాశాలు

- విద్య, వైద్య, ఉపాధి హక్కుల సాధన కోసం నిరంతర పోరు
- ఏఐవైఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు,ప్రధాన కార్యదర్శి వలీ ఉల్లా ఖాద్రీ, కె.ధర్మేంద్ర

## కనీస సౌకర్యాలు లేని

బీఎస్పీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి యెర్రా కామేష్

# గ్రామాలు కోకొల్లలు

2

## ప్రభుత్వ రంగ సంస్థల స్థాపన ద్వారానే

# యువతకు ఉపాధి అవకాశాలు

- విద్య, వైద్య, ఉపాధి హక్కుల సాధన కోసం నిరంతర పోరు
- ఏఐవైఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు,ప్రధాన కార్యదర్శి వలీ ఉల్లా ఖాద్రీ, కె.ధర్మేంద్ర




**శామ్, మే18(కెరటం ప్రతినిధి)**

ప్రభుత్వ రంగ సంస్థల స్థాపన ద్వారానే యువతకు ఉపాధి అవకాశాలు సిద్ధిస్తుందని అఖిల భారత యువజన సమాఖ్య (ఏ ఐ వై ఎఫ్) రాష్ట్ర అధ్యక్షుడు, ప్రధాన కార్యదర్శి వలీ ఉల్లా ఖాద్రీ/కె. ధర్మేంద్రలు అన్నారు. ఏఐవైఎఫ్ రాష్ట్ర ఆఫీస్ బేరర్స్ సమావేశం హిమాయత్ నగర్‌లోని ఏఐవైఎఫ్ రాష్ట్ర కార్యాలయం సత్య నారాయణ రెడ్డి భవన్‌లో జరిగింది. ఈ సందర్భంగా ఏఐవైఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు, ప్రధాన కార్యదర్శి వలీ ఉల్లా ఖాద్రీ, కె.ధర్మేంద్రలు సంయుక్తంగా మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు యువతను మోసం చేస్తూ కాలయాపన చేస్తున్నారని విమర్శించారు. మోడీ అధికారంలోకి వచ్చిన తరువాత దేశ వ్యాప్తంగా 283 ప్రభుత్వ రంగ సంస్థలు మూతపడ్డాయని, తద్వారా 40లక్షలకు పైగా ఉద్యోగుల తమ ఉపాధి కోల్పోయారని, దీని వల్ల పరోక్షంగా 8కోట్ల మందిపై తీవ్ర ప్రభావం ఏర్పడిందని, ఇటీవల జరిపిన సర్వేలో స్పష్టంయిందని వారు ఉద్ఘాటించారు. మోడీ ప్రభుత్వం పూర్తిగా కార్పొరేట్ శక్తులకు ఊడిగం చేసేలా విధానాలు ఉన్నాయని వారు విమర్శించారు. కార్పొరేట్ కంపెనీలలో ఉద్యోగులకు ఉద్యోగ భద్రత లేదని, కార్మిక నిబంధనలకు వ్యతిరేకంగా బహుళజాతి కంపెనీల యాజమాన్యాలు వ్యవహరిస్తున్నాయని ఆరోపించారు. అందుకే ప్రభుత్వ రంగ సంస్థలను ఏర్పాటు చేయాలని, నిరుద్యోగులకు ఉపాధి అవకాశాలు కల్పించాలని వారు డిమాండ్ చేశారు. రానున్న రోజుల్లో విద్య, వైద్య, ఉపాధి హక్కుల సాధన కోసం నిరంతర పోరాటాలు నిర్వహించనున్నట్లు వారు తెలిపారు. ఈ సమావేశంలో ఏఐవైఎఫ్ రాష్ట్ర ఆఫీస్ బేరర్స్ నిర్లకంటి శ్రీకాంత్, లింగం రవి తదితరులు పాల్గొన్నారు.

## కనీస సౌకర్యాలు లేని

# గ్రామాలు కోకొల్లలు

- వందేళ్లు అభివృద్ధి వెనక్కి
- బీఎస్పీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి యెర్రా కామేష్



**శామ్, మే18(కెరటం ప్రతినిధి)**

రాష్ట్రంలో అనేక గ్రామాలలో కనీస సౌకర్యాలు కూడా లేవని వాటిని కల్పించడంలో బీఆర్ఎస్ సర్కార్ పూర్తిగా విఫలమైందని బీఎస్పీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి యెర్రా కామేష్ ఆరోపించారు.గురువారం సుజాతనగర్ మండలం సర్వారం గ్రామపంచాయతీ హేలవత్ తండాలో పర్యటించారు.ప్రజలను సమస్యలు అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా ఆయన గ్రామస్తులతో మాట్లాడారు.వారికున్న సాధక బాధలను అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా గ్రామస్తులను ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ టిఆర్ఎస్ సర్కార్ 9 ఏళ్ల పాలనలో రాష్ట్రం 100 ఏళ్ళు వెనక్కి పోయిందని ఆరోపించారు. మారు మూల గ్రామాలలో కనీస అవసరాలైన త్రాగునీరు, విద్య, వైద్యం, రహదారి,విద్యుత్ సౌకర్యం లాంటి కనీస అవసరాలు తీర్చకుండా కాలం వెళ్లదీస్తుందని ఆరోపించారు.అభివృద్ధి అంటే కేవలం హైదరాబాద్ ఒక్కటే అనుకుంటే పొరపాటని,ఈ విషయాన్ని ఇకనైనా గుర్తించాలని సూచించారు.రాష్ట్రంలో పరిపాలన పూర్తిగా గాడి తప్పిందని,గ్రామాలలో పర్యటించే ప్రజాప్రతినిధులు,ఎమ్మెల్యేలు లేరని విమర్శించారు. ఒక మారు అధికార మార్పిడి జరిగినప్పుడు మాత్రమే అహంకారంతో విర్రవీగే కెసిఆర్ ప్రభుత్వానికి గుణపాఠం చెప్పినట్లు అవుతుందని అన్నారు. ఈ సందర్భంగా పలువురు బీఎస్పీ చేరారు వారికి కామేష్ పార్టీ ఖండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.ఈ కార్యక్రమంలో పాయం శారద,ఇస్లావత్ రామ్,భూక్య రజిత,బాణోత్ అచ్చమ్మ, జెర్పాల లీలా, ప్రియాంక, భూక్య రవి తదితరులు పాల్గొన్నారు







## క్రీడలకు మానసిక ఉల్లాసానికి దోహదం

- పాల్వంచ మండల ఇంచార్జ్ కనకేష్ పటేల్
- డా.జీ.ఎస్.ఆర్ ట్రస్ట్ ఆధ్వర్యంలో మండల స్థాయి వాలీబాల్ టోర్నమెంట్

**శామ్, మే18(కెరటం ప్రతినిధి)**

పాల్వంచ మండలం లక్ష్మిదేవి పల్లి, గంగాదేవి గుప్ప గ్రామంలో మెగా టోర్నీని ప్రారంభించిన ట్రస్ట్ సభ్యులు క్రీడా మైదానాలుగా పాల్వంచ మండలంలోని ఉల్వనూరు గ్రామపంచాయతీ, లక్ష్మిదేవిపల్లి గ్రామం మరియు దంతెల బోర గ్రామపంచాయతీ గంగాదేవి గుప్ప గ్రామం ఏర్పాటు చేశారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా,పాల్వంచ మండల పరిసర ప్రాంత క్రీడాకారులకు శుభవార్త డా. జీ.ఎస్.ఆర్ ట్రస్ట్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న మండల స్థాయి మెగా వాలీబాల్ టోర్నమెంట్‌ను పాల్వంచ మండల ఇంచార్జ కనకేష్ పటేల్ కొబ్బరికాయ కొట్టి క్రీడలను ప్రారంభించారు. ఉల్వనూరు, లక్ష్మిదేవిపల్లి గ్రామం, దంతెలబోర గంగాదేవి గుప్ప గ్రామాలలోని క్రీడా మైదానాలను తీర్చిదిద్ది ఈ మెగా వాలీబాల్ టోర్నీకి సిద్ధం చేశారు. ఈ టోర్నమెంట్ బాధ్యతలను డాక్టర్ జీ.ఎస్.ఆర్ యువసేన సభ్యులు శర్ప అశోక్, సంపత్ చేపట్టారు. ఈ మెగా టోర్నమెంట్ లో ఆకర్షణీయమైన బహుమతులు ఉన్నాయని యువత అన్ని రంగాలతో పాటు క్రీడా రంగంలోను ముందుండాలని, రెండు చోట్ల ప్రథమ, ద్వితీయ బహుమతులు ఉంటాయని తెలిపారు. మొదటి బహుమతి 10,116, రెండో బహుమతి 7116 అందజేయనుండగా, ఉత్సాహవంతులైన క్రీడాకారులు ఫోన్ నెంబర్స 9000086767, 9000074646, 9504006999 సంప్రదించాలని తెలిపారు.



## మద్దెల శివకుమార్‌కు మాతృవియోగం

### నివాళ్లర్పించిన పలువురి ప్రముఖులు

**శామ్, మే18(కెరటం ప్రతినిధి)**

ప్రభుత్వ ఉపాధ్యాయులు భారతరత్న బిఆర్ అంబేద్కర్ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు మద్దెల శివకుమార్ మాతృమూర్తి శీమతి మద్దెల.వెంకటమ్మ గురువారం ఉదయం కొత్తగూడెంలోని వారి ఇంటి వద్ద మృతిచెందారు. ఆమె ఆత్మకు శాంతి చేకూరాలని పలువురి ప్రముఖులు వారి కుటుంబ సభ్యులకు సంతాపాన్ని సానిభూతుని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ దళిత సమైక్య పోరాట సమితి రాష్ట్ర అధ్యక్షులు ఇనిగాల మొగిలి, సింగరేణి రిటైర్డ్ జి.ఎం.ఆనంద్ రావు, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు ఏలేటి వెంకటేశ్వర్లు,కొత్తగూడెం కోర్ట్ బార్ అసోసియేషన్ ఉపాధ్యక్షులు దుంద్రా రమేష్, అనాధ ఆశ్రమ అధినేత పొన్నెగంటి సంజీవరావు, ఎం.ఆర్.పి.ఎస్ నాయకుడు మంద వెంకటేశ్వర్లు, కొత్తగూడెం కోర్ట్ అడ్వకేట్ కమల్ తదితరులు పాల్గొని నివాళి అర్పించారు.



# నేడు డ్రగ్ ఇన్‌స్పెక్టర్ రాత పరీక్ష

- ఈ 21, 22వ తేదీల్లో అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ (సివిల్) పరీక్ష
- అభ్యర్థులకు ఎలాంటి ఇబ్బంది కలుగకుండా అన్ని ఏర్పాట్లు చేయాలి
- పరీక్షలకు హాజరు కానున్న 225 మంది అభ్యర్థులు
- పరీక్ష కేంద్రాల వద్ద 144 సెక్షన్ అమలు
- నిమిషం ఆలస్యంగా వచ్చిన అభ్యర్థులను పరీక్షకు అనుమతించం
- అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు



**శామ్, మే18(కెరటం ప్రతినిధి)**

తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ ద్వారా ఈ నెల 19వ తేదీన జరుగనున్న డ్రగ్ ఇన్స్ పెక్టర్ అలాగే ఈ 21, 22వ తేదీల్లో జరుగనున్న అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ (సివిల్) వ్రాత పరీక్షలకు హాజరయ్యే అభ్యర్థులకు ఎలాంటి ఇబ్బంది కలుగకుండా అన్ని ఏర్పాట్లు చేయాలని అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు తెలిపారు. ఈ నెల 19వ తేదీన జరగనున్న డ్రగ్ ఇన్స్పెక్టర్ వ్రాత పరీక్ష ఉదయం 10:00 నుంచి 12:30 గంటల వరకు అలాగే మధ్యాహ్నం 2.30 గంటల నుండి 5 గంటల వరకు నిర్వహించడం జరుగుతుందని చెప్పారు. ఈ పరీక్ష నిర్వహణకు సుజాతనగర్ మండలంలోని అబ్దుల్ కలాం ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజికల్ సైన్సెస్ సుజాతనగర్ మండలం ఉన్న కళాశాలను ఎంపిక చేసినట్లు చెప్పారు. ఈ పరీక్షకు 120 మంది అభ్యర్థులు హాజరుకానున్నట్లు తెలిపారు.

అలాగే ఈ నెల 21, 22 తేదీల్లో నిర్వహించనున్న అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ (సివిల్) పోస్టులకు అబ్దుల్ కలాం ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజికల్ సైన్స్ సుజాతనగర్, పాల్వంచ మండలంలోని అనుబోసు ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ రెండు పరీక్ష కేంద్రాలు ఏర్పాటు చేశామని, ఈ పరీక్షలకు 225 మంది అభ్యర్థులు హాజరుకానున్నట్లు తెలిపారు. ఉదయం 10:00 గంటల నుంచి మధ్యాహ్నం 12:30 వరకు, అలాగే మధ్యాహ్నం 2.30 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు పరీక్షలు నిర్వహిం చడం జరుగుతుందని ఆయన తెలిపారు.

పరీక్షలు ప్రశాంతంగా నిర్వహించుటకు పరీక్ష కేంద్రాల వద్ద 144 సెక్షన్ అమలు చేయాలని తహసీల్దార్లను ఆదేశించారు. పరీక్షా కేంద్రాల సమీపంలో ఉన్నటువంటి జిరాక్స్ కేంద్రాలను మూసివేయిం చాలని చెప్పారు. విద్యార్థులకు ఎలాంటి సౌకర్యం కలగకుండా నిరంతర విద్యుత్ సరఫరా చేయాలని విద్యుత్ అధికారులకు సూచించారు. సురక్షిత మంచినీరు అందజేయా లని చెప్పారు. పరీక్షా కేంద్రాల వద్ద అత్యవసర వైద్య సేవలు అందించేందుకు అత్యవసర వైద్య కేంద్రాలు ఏర్పాటు తో పాటు తగినన్ని, మందులు, ఓఆర్ఎస్ ప్యాకెట్లు అందుబాటులో ఉంచాలని చెప్పారు. అత్యవసర వైద్య సేవలకు ప్రభుత్వ ఆసుపత్రిలో వార్డులు సిద్దంగా ఉంచాలని చెప్పారు. పరీక్షకు హాజరయ్యే అభ్యర్థులు, అలాగే ఇన్విజిలేటర్ విధులు నిర్వహించు సిబ్బంది ఎవ్వరూ పరీక్షా కేంద్రాల్లోకి సెల్ ఫోన్లు, క్యాలిక్యూలేటర్ వంటి ఎలక్ట్రానిక్ వస్తువులకు అనుమతి లేదని చెప్పారు. నిశిత పరిశీలన తదుపరి మాత్రమే పరీక్షా కేంద్రాల్లోకి అనుమతి ఉంటుందని చెప్పారు. విద్యా ర్థులు తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ నియమ నిబంధనలు తు.చ. తప్పక పాటించాలని ఆయన పేర్కొన్నారు. నిమిషం నిబంధన అమల్లో ఉన్నం దున నిమిషం ఆలస్యంగా వచ్చిన అభ్యర్థుల ను పరీక్షకు అనుమతించరని చెప్పారు. ఉదయం 9.30 గంటలకు ముందే పరీక్షా కేంద్రాలకు చేరుకోవాలని, అలాగే మధ్యాహ్నం పరీక్షకు 2.00గంటలకు ముందు గానే పరీక్షా కేంద్రాలకు చేరుకోవాలని, తదుపరి కేంద్రాల్లోకి అనుమతించరని ఆయన తెలిపారు.






## ఏరియా పర్సనల్ డిపార్ట్మెంట్‌ను ఆకస్మిక తనిఖీ చేసిన డైరెక్టర్ (పా)

**శామ్, మే18(కెరటం ప్రతినిధి)**

కొత్తగూడెం ఏరియాలోని జిఎం కార్యాలయము నందు డైరక్టర్ (పా) ఎన్.బలరామ్, ఐఆర్ఎస్ గురువారం ఉదయం. 12.30గం. లకు పర్సనల్ డిపార్ట్మెంట్‌ను ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సంధర్భముగా డైరక్టర్ (పా) ఎన్.బలరామ్, ఐఆర్ఎస్ పర్సనల్ డిపార్ట్మెంట్ నందు మెడికల్ ఇన్వాలిడేషన్, హౌస్ బిల్డింగ్‌లోన్ ఇంట్రెస్ట్ రీయింబర్స్మెంట్, సిఎంపిఎఫ్, పెండింగ్ గ్రాట్యుటీ, పెండింగ్ డిపెండెంట్ ఎంప్లాయ్మెంట్ క్లైమ్స్, క్వార్టర్స్, బదిలీ ప్రక్రియలను, ప్రమోసన్స్, డిప్యుటేషన్ మరియు కోర్ట్ కేసుల గురించి పర్సనల్ డిపార్ట్మెంట్ లోని సంబంధిత అధికారులను, ప్రతి ఒక్క క్లర్కులను అడిగి తెలిసుకున్నారు, ఏ విధముగా తమ విధులను నిర్వహిస్తున్నారో అదే విధముగా ప్రతి రిజిస్టర్ల ను తనిఖీ చేశారు. ఈ సంధర్భముగా సంబంధిత అధికారులను, క్లర్కులను ఉద్దేశించి పర్సనల్ డిపార్ట్మెంట్ కు సంబంధించిన పనులను త్వరితగతిన నిర్వహించాలని, పెండిగ్ లేని విధముగా కృషిచేసి కార్మికులకు ఎటువంటి ఇబ్బంధి కలుగకుండా సకాలములో నిర్వహించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో డైరక్టర్(పా) ఎన్.బలరామ్, ఐఆర్ఎస్‌తో పాటు కొత్తగూడెం ఏరియా జిఎం జక్కం రమేష్, జిఎం పర్సనల్(వెల్ఫేర్ ఆర్‌సి) కే.బసవయ్య, పర్సనల్ మేనేజర్ డి.కిరణ్ బాబు, సీనియర్ పిఓ ఎం.మురళి పాల్గొన్నారు.






## దాడి చేసిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలి

- కులం పేరుతో దూషించిన వారిపై అట్రాసిటీ కేసు నమోదు చేయాలి
- విలేకరుల సమావేశంలో మాజీ సర్పంచ్ తేజావత్ కళావతి

**శామ్, మే18(కెరటం ప్రతినిధి)**

కులం పేరుతో దూసిస్తూ మా ఇంటిని ధ్వంసం చేసిన వారిపై ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేయాలని వి వెంకటాయపాలెంకు చెందిన మాజీ సర్పంచ్ తేజావత్ కళావతి డిమాండ్ చేశారు. గురువారం స్థానిక ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆమె మాట్లాడుతూ.. రఘునాథపాలెం మండలం వి వెంకటాయపాలెం గ్రామానికి చెందిన మా మామ తేజావత్ మంగ్యాకు తేజావత్ సింగ్, తేజావత్ పంతులు ఇద్దరు కుమారులు ఉన్నారని, తన ఆస్థిని ఇద్దరు కుమారులకు సమాన వాటాలుగా పంచి ఇచ్చారని తెలిపారు. పెద్దకొడుకు తేజావత్ సింగ్ తనకు వచ్చిన ఆస్థిని కుతుంబాక కిషోర్ కు కోటి 60లక్షలకు అమ్ముకున్నాడన్నారు. చిన్న కొడుకు తేజావత్ పంతులుకు చెందిన స్థలాన్ని కబ్జా చేసేందుకు, తాను కొన్న భూమి పంతులు భూమిలో కలిసి ఉందని కుతుంబాక కిషోర్, కాపా ఆదినారాయణ, కాపా భూచక్రం, చీటీ కోటయ్య, చీటీ వెంకటి, జంగాల శ్రీనివాసరావు, పరిటాల ముత్తయ్యతో పాటు 14 మంది అగ్రకులస్తులు మా ఇంటిని ధ్వంసం చేసి, కులం పేరుతో దూషిస్తూ నన్ను, నా భర్తను, నా కొడుకును చంపడానికి ప్రయత్నించారని ఆరోపించారు. ఇట్టి విషయమై రఘునాథపాలెం పోలీసులకు ఫిర్యాదు చేసిన పట్టించుకోలేదని ఆవేదన వ్యక్తం చేశారు. పోలీసు ఉన్నతాధికారులు విచారణ జరిపి ఇంటిని ధ్వంసం చేసి, కులం పేరుతో దూషించిన వారిపై ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేసి, మాకు రక్షణ కల్పించాలని వేడుకున్నారు. ఈ విలేకరుల సమావేశంలో తేజావత్ దుర్గమ్మ, తేజావత్ సౌమిత్, భూక్య భరత్ తదితరులు పాల్గొన్నారు.